# పశ్చాత్తాపం

రచన:
శ్రీ మీసాల సత్యమూర్తి

నాన్నా! పరీక్షకి ఫీజుకట్టాలి. డబ్బివ్వనాన్నా! రవి ఫీజు కట్టే సమయం తీరిపోతుందేమో నన్న ఆత్రుతతో అన్నాడు.

'పోపోరా! ఇరవయ్యేళ్లుదాటినా నయాపైస సంపాదనలేదు, దమ్మిడీ ఆదాయంలేదు. దున్నపోతులాగున్నావు. సిగ్గులేక అడుగుతున్నావా! నాన్న కోపంతో అన్నాడు.

'అది కాదు నాన్నా! ఉన్న కొద్ది ఏజి బారవుతుంది గదా! ఇక ఉన్నది ఒకే ఒక సబ్జెక్టు నాన్నా! ఆ సబ్జెక్టు గూడా పాసవుతే... కావలిస్తే ఇదిగో సర్టిఫికేటు చూడు నాన్నా!

'చెప్పావు లేవోయ్! పెద్ద బోడికబుర్లు నువ్వన్నా! నువ్వు అరబిగిపెట్టినా పైసా లేదు నాదగ్గర.'

'అది కాదు నాన్నా! నాబాధ నీకర్థం కాదు. అసలీ పరీక్ష తప్పడానిక్కూ నువ్వే కారణం.'

'ఏమిట్రా వాగుతున్నావ్! వెధవముండా కొడకా! డొక్క చీరేస్తాను.'

'ఏమయినా ఫర్వాలేదు నాన్నా! కాని తాగుడు కంతపడితే అలత చేతికందిన డబ్బు తీసికొని వ్యర్థం చేస్తావు. కాని నేను ఒక్క పదిహేను రూపాయలడిగితే లేదంటున్నావ్! న్యాయానికి రోజుల్లేవు నాన్నా!'

'న్యాయంలేదు. గీయంలేదు. నువ్వేమిటా నాకు చెప్పేది. నాడబ్బు నా ఇష్టమొచ్చినట్టు తాగుతాను, ఆడతాను, పాడతాను. ఏడుస్తాను. అడగడానికి నువ్వెవడివిరా!

'నాన్నకు! ...ఏం జవాబివ్వాలో తెలిసి గూడ కోపం అణుచుకుని' నాన్నా! ఇవ్వకపోతే యివ్వకపోయావ్! కాని ఈ సర్టిఫికేటు నాకక్కరలేదు. నీ ఇష్టమొచ్చినట్టు చేసుకో అని రవి తన సర్టిఫికేట్‌ని తండ్రి ఎదుటనే రోషంతో నేలకేసి గట్టిగా విసరి కొట్టి విసురుగా బయటికి వెళ్ళిపోయాడు. నాకేం పట్టిందన్నట్లు రవి తండ్రి కూడా బయటికి వెళ్ళిపోయాడు. సర్టిఫికేటు మాత్రం సంఘంలో విలువలేని ఆడదానిలాగా గాలిలోని ఎంగిలి విస్తరిలా నేలమీద కొట్టుకుంటూనే ఉంది.

*　　*　　*　　*

అరగంట తర్వాత తన తండ్రి మనసు మారుతుందేమో, కోపం చల్లారిందేమో నని రవి వచ్చి నిరాంతపోయాడు. సర్టిఫికేటు పుస్తకం మాత్రం గాలికి కొట్టుకుంటూ రవిని గేలిచేస్తున్నట్లున్నది. గతాన్ని మెల్లి మెల్లిగా సింహావలోకం చేసుకోసాగాడు.

ప్రతిసారి క్లాసులో తను చదువుకునే రోజుల్లో ఫస్టు మార్కులు తెచ్చుకునే వాడు. అది చూచి తోటివారు తెగఏడ్చుకునే వారు. ప్రతిసంవత్సరం ఫస్టులో పాసయ్యే వాడు, రవికి బాధ్యతంటే తెలియనిరోజులు. తను ఈ పుస్తకాలకని, ఆ పుస్తకాలకని తండ్రిదగ్గిర డబ్బులు వసూలుచేసి తనకు కావలసిన వస్తువులను కొనేవాడు. అందరి తండ్రులు తమ కొడుకులకు ప్రైవేట్లు చెప్పిస్తూ చదవలేకపోతే ఏంతో బాధపడతారు. కాని రవి ఎంత మంచి మార్కులతో పాసయినా తన తండ్రి కనీసం నవ్వడేయని ఎంత నొచ్చుకునేవాడు.

ఏమిటో నాన్న రవికి చదువుకునే రోజుల్లో తన్ను చాలాగౌరవించి అడిగినన్ని డబ్బు లిచ్చేవాడు. కాని ఎప్పుడైతే హయ్యర్ సెకండరీ పన్నెండవ తరగతి తప్పాడో అప్పటినుండి తనంటే అసహ్యం. తాగివచ్చినప్పుడల్లా తిట్టడం. తిట్టడానికి కూడ అవధులున్నాయి. నోటికివచ్చినట్టు విలువలేని వెధవల ముందూ, అమ్మాయిల ముందు తిట్టడం. వాళ్ళు నవ్వటమూ, ఇవన్నీ రవి మనస్సులో కాల్చిన వాతల్లా నిలిచిపోయేది.

ఇలాంటివన్నీ ఎక్కువగా పన్నెండవ తరగతి చదివే రోజుల్లోనే ఎక్కువయి పోయింది రవికి వయస్సు పెరుగుతున్న కొద్ది క్రికెంలోని రుచులు చవికిరాసాగాయి. ఒక్కొక్కటే క్షుణ్ణంగా మననం చేసుకోటం ప్రారంభించాడు. ప్రతి ఏడూ తప్పకుండా పాసయేరవి పన్నెండవ తరగతి రిజల్ట్స్ పడ్డాక తన నెంబరు పేపర్లో లేదని తెలుసుకున్నాక ఎంతగానో తన ఓటమిని తలుచుకు మూడురోజులు కుమిలిపోయాడు. పరీక్ష సంవత్సరంలోనే చెల్లెలి పెళ్ళి జరగడం నాన్న తాగి పడుకోటంవల్ల తన తల్లికి తానే సమకాలికుడులా ఉండి పెళ్లిలో పెత్తనం చేయటం, బాధ్యత అప్పటినుంచి తన నెత్తిని పిడుగులాపడినా అడుగువేసుకుంటూ నిబ్బరంతో ఉండేవాడు. ఎలాగైతేనేం కష్టాలన్నీ అప్పటినుంచి ప్రారంభమయింది.

చెల్లాయి పెళ్ళినుంచి నాన్న తాగుడుతోపాటు తనకు తిట్లూ ఎక్కువయిపోయినయి. ఇంకా ముగ్గురు చెల్లాయిలు, ఒక తమ్ముడూ ఉన్నారు. తల్లిచూస్తే, ఆమెకు ఇంటో పిల్లల ఆరోగ్యం, తన ఆరోగ్యంతోనే సరిపోయింది సరికదా తన విషయం పట్టించుకోటానికి తన తల్లికి పొట్టకోసినా ఒకా అక్షరం ముక్క లేదు. చదువు సంగతామెకేం తెల్సు? ఇక నాన్నగారు ఆ వూళ్ళోనే శివాలయం వీధి ఎలిమెంటరీ స్కూల్లో టీచర్. అయినా ఆయన పదిమంది పిల్లలకు బుద్ధిచెప్పే మంచిమనిషి ఎందుకలా తాగడం! ప్రక్కింటి పచ్చిపులును. పోతగాజు

(తరువాయి 19వ పేజీలో)

(10వ పేజీ తరువాయి)

గారో సారిలా చెప్పారు! మీ నాన్నకి మొదటి సంబంధం భార్యపోయినప్పటి నుంచే నాయనా ఈ త్రాగటం! అంతకు ముందెక్కడిది! ఆ వాసనే కిట్టేదికాదు తనకి. ఆయన మనసులో బాధ నీకేం తెల్సు నాయనా! ఇంకా నీవు తెల్సుకోవల్సింది చాలా ఉంది నాయనా!'

రవి అనుకునేవాడు 'అయినా మా పెద్దమ్మ పోయినాక నా అమ్మను చేసుకున్నాడన్న మాట. అయితే త్రాగటం ఎందుకనీ... త్రాగడంలో బాధలన్నీ మర్చిపోతారని రవికి తెలీదు పాపం.

తన తల్లి చాలా అమాయకురాలు. తెల్లనివన్నీ పాలు, నల్లనివన్నీ నీళ్లు అనుకునే రకం మనిషి. కాకపోతే నోటి దురుసు ఎక్కువ. నోటికొచ్చినట్లు ఒక్కొక్కప్పుడు కోపంగా యున్నప్పుడు కేక వేస్తుంటుంది.

కాని రవిచేసిన పొరపాట్లు కూడా ఎక్కువగా పన్నెండవ తరగతిలోనే సినిమాలు సెకండ్ షోల కెళ్ళడం ఆ సంవత్సరమే ప్రారంభోత్సవం చేసాడు. పాట కచేరీలని, నాటికల నిచ్చి ఎక్కువయినదా సంవత్సరంలోనే. స్కూలుకు సరిగా వెళ్ళకుండా ఫ్రెండ్స్ మహబూబ్ భాషా, పంకజ్ మల్లిక్, రాబర్ట్సలతో కలిసి 'విల్స్' సిగరెట్లుతో పొగత్రాగడం ప్రారంభించాడు. ఇంగ్లీషు సినిమాలు మ్యాట్నీలకి లీలామహల్ కెక్కువగా వెళ్ళేవాడు. ఏమో మరి! రవి మన స్తత్వముమాత్రం పన్నెండవ తరగతినుంచే ఊసరవెల్లిలా రంగులుమార్చే విధంగా గంటకో విధంగా మారడం ప్రారంభించింది. రవికి భయం చెప్పేవాళ్ళెవరు లేకపోయారు. ఆ భయం చెప్పిన నాన్న కాస్త త్రాగుడులో పడ్డాక రవికి దాస్య శృంఖలాలు తెగిపోయినట్లయి స్వేచ్ఛ సంపాదించుకున్నట్లు భ్రమించాడు. భవిష్యత్తు అంటే ఏమిటో రవికి అప్పుడు తెలిసేదు. తినడం, స్కూలుకెళ్ళడం, తిరగడం వగైరాలతో పొగత్రాగడం, సినిమాలు, స్కూల్లో ఆబ్సెంట్లు ఎక్కువైనాయి.

ఇలా తన తప్పుల్నిగూడ మననం చేసుకుని ఆత్మవిమర్శచేసికున్నాడు. అయినా యథారాజా తథాప్రజా అన్నమాట కి తన కథలో అంతర్భాగమయింది. తన యింట్లో అన్ని బాధ్యతలు మోయవలసిన మనిషి, అందరి భవిష్యత్తులు తీర్చవలసిన మనిషి, నలుగురికి బుద్ధి చెప్పవలసిన మనిషి తన తండ్రి ఈ విధంగా పాడయిపోయాడే! అని రవి మాత్రం వాపోతూ ఉండేవాడు. అదే తన కిప్పటివరకూ బాధిస్తుంటది. చివరికి నా భవిష్యత్తు ఏమిటి? అన్న ప్రశ్నగానే నిల్చిపోయింది.

సింహావలోకం నుంచి రవి మన లోకంలోకి వచ్చిడ్డాడు. తండ్రికోసం చూసాడు. తీరా ఏమయ్యాడని వెళ్ళిచూస్తే సెంటర్లోని మిషన్ కోట్లో త్రాగిపడి ఉన్నాడు. రవికి కోపం పెల్లుబుకింది. తన దగ్గిర పైసా లేదన్నాడు. ఎలా త్రాగాడు? డబ్బు లెలావచ్చినయ్? ఏమైనా సరే తీరా ఒక నిశ్చయానికి వచ్చాడు. ఎలాగు నాన్న చూస్తే ఇంటిదగ్గిర లేడు. ఇదే అదననుకుని రవి తన తండ్రి పెట్టెతాళాన్ని మేకుతో తీసేసి అందులోని ఐదు పదిరూపాయల నోట్లలో మూడునోట్లు తీసేసాడు. బ్యాంకుకెళ్ళి తన పరీక్ష ఫీజు పదిహేనురూపాయలు కట్టేసాడు. ఆరోజే రవి చెల్లాయికి రెండవకాన్పు. ఈసారి కూడ ఆమెకు ఆపరేషనేనట.

తన చెల్లాయి కాన్పు సుఖంగాజరిగి చెల్లెలు క్షేమంగా ఉండాలని రవి వెయ్యి దేముళ్ళకు ప్రార్థించాడు. ఇటు చూస్తే చెల్లాయి హాస్పటల్లో ఉంది. అటుచూస్తే పెట్టెలోని డబ్బు తీసినందుకు నాన్న ఏమంటాడో నన్న భయం గానుగామరలో చెరుకులా నలిగి పోసాగాడు. కోపంతో డబ్బు తీసాడేగాని తనకుతాను దొంగ అయిపోయానే అని రవి బాధపడ సాగాడు. ఎలాగైనా కొన్నిరోజులు ఏ ఊరైనా పోదామని అనుకున్నాడు. ఊరెలా వెడదామా యని ఆలోచిస్తున్నాడు.

అదే రోజు తన యింటెదురుటి మూడంతస్తుల మేడ యజమానిగారైన, ఆఫీసర్ గారైన రత్నంగారు వాళ్ళ అబ్బాయి ప్రసాద్ మద్రాస్ వెళుతున్నారు. రత్నంగారబ్బాయి గత పదిరోజుల్నించి తబలా నేర్చుకొంటున్నాడు. రవి అక్కడికెళ్ళి తను పాడగా ప్రసాద్ని తబలా వాయించమనేవాడు తబల ఏ పాటకెలా వాయించడమో రవి నేర్పేవాడు. ప్రసాద్కి అందుకనే రత్నంగారికి, ప్రసాద్కి చాలా సన్నిహితుడయ్యాడు రవి. రోజలా రత్నంగారింటికి రవి వెళ్ళాడు. 'మద్రాసు వస్తావా రవీ! తీసుకెళ్తాను. బట్టలు సర్దుకో అన్నారు' అనటమే తడవు రవి సంతోషంతో బట్టలు రెడీ చేసికున్నాడు.

తన చెల్లెలు సుఖంగా ప్రసవించిందన్న సంగతి విని ఎంతో ఉప్పొంగిపోయాడు. వెంటనే మద్రాసుకి రత్నంగారితోపాటు బయలుదేరాడు ఎంతో సంతోషంగా.

♦ ♦ ♦ ♦

మద్రాసు చేరుకున్నాక తాను మూడు రోజులదాకా మాంచి సంతోషంగా ఉన్నాడు. తనకేవో అపశకునాలు కనిపించసాగాయి. ఎడమకన్ను బెదరసాగింది. స్నేహితుడు మధు యింట్లోనే పది రోజులదాకా ఉన్నాడు. రవి చూడవలసిన ప్రదేశాలన్ని మధు చూపించాడు. మధు రవియొక్క బాల్యమిత్రుడు. రవి కేమాత్రం లోటులేకుండా చూసాడు. మధుతో కథంతా వాడు.

'రవీ! మనిద్దరం వయస్సులో సమానమే! నేను చిన్నప్పటినుంచి తబలా నేర్చుకోబట్టి ఈ వయస్సుకిలా నాకాళ్ళమీద నిలబడగలిగాను: నువ్వింకా ఉద్యోగ పర్వంకోసం ప్రయత్నిస్తూనే ఉన్నావు. పెద్దవాళ్లు ఏదిచెప్పినా మన మంచికే చెబుతారు. వాళ్లుతిట్టి మనకు ఆశీర్వాదాలు అనుభవంమీదనే వాళ్లు అంతా చెబుతారు. ఒక్కసారి లోకాన్ని నీ దృష్టికి తెచ్చుకో నీ వయస్సులో ఉన్నవాళ్ళందరూ డిగ్రీలు పూర్తిచేసి ఉద్యోగాలు చేస్తున్నారు. నీవింకా బాల్య చాపల్యంలోనే కొట్టుకుంటున్నావ్! మీ నాన్న సంగతి కొస్తే మా నాన్నకంటె మీ నాన్నే నయం! మా నాన్న ఇంట్లో పైసా యివ్వడు. మమ్మల్నందరిని మా అమ్మే పెంచి పెద్ద చేసింది. పెద్దలు రెక్కలు వచ్చినదాకా పెంచుతారు. ఇప్పుడు నీకు రెక్కలొచ్చినయ్ కాబట్టే ఇంటిదగ్గిర చెప్పకుండా మద్రాస్ వచ్చావు. ఆ విధంగా వచ్చి ఆకలితో మలమలమాడి చచ్చినవాళ్ళు, చావగా మిగిలిన అనామకులు పడేయాతలు నీకు తెలియవు. ఇక ముందు యిలాంటి దుస్సాహసాలుచేసి యింట్లో వాళ్ళ మనస్సుల్లో కార్చిచ్చును రేపకు. నీ చెల్లెలికి ఆపరేష నన్నావ్! ఆపరేషన్ చేసిన మనిషిని మూడు రోజుల దాకా నమ్మరు. చస్తారో! బ్రతుకుతారో! నువ్వీ ఊరు చూడాలన్న వ్యామోహంతో రక్త సంబంధాల్ని మర్చిపోయి వచ్చేసావు. ఇప్పటికైనా మించిపోయిం దేమి లేదు. నీమీద బెంగతో మీనాన్న మంచం పట్టాడట. ఉత్తరం వచ్చింది వెళ్లు. ఇలా అన్నానని నా మీద కోపంవస్తుందేమో! నీకు చెప్పటం నావిధి! పాపం! మీనాన్న ఎంత కుమిలిపోతున్నాడో మధు కళ్ళ నీళ్ళు బొటబొట కారిపోన్నయ్

'మధూ! నన్ను క్షమించరా!' రవి మధుని కౌగిలించుకుని నా కళ్లు తెరపించావు మధూ! నా జీవితంలో మళ్ళీ ఇలాంటి దుస్సాహసము చేయనురా! నీ మీద ఒట్టు. నన్ను క్షమించమని అన్నాడు ఏడుస్తూ!

'ఫర్వాలేదు రవి! ఏడవకు! బట్టలు సర్దుకో' మధు అన్నాడు.

మధు ఛార్జీ కట్టి రవిని మద్రాసు-హౌరా ఎక్స్‌ప్రెస్ ఎక్కించాడు.

కనుచూపు మేరదాకా బండి కదిలినాక మధు టాటాలు చెబుతూనే యున్నాడు.

బండి వేగంగా గాలిలో నావలా పోసాగింది. అంతకంటె వేగంగా రవి గుండెలు కొట్టుకో సాగింది.

విజయవాడ చేరేసరికి రాత్రి 12 గంటలయింది. రవి తనయింటి సమీపానికి రాబోతూండగా ఏడుపులు, పెడబొబ్బలు. తన యింటినిండా బంధువులు రాబందుల్లా గున్నారు. రవిరాగానే అందరూ గుట్టుగా గుసగుసలాడుకుంటున్నారు.

మెల్లగా అడుగులో అడుగు వేసికుంటూ తన తండ్రి మంచంకేసి చూసాడు............నాన్నా!......! ......బిగ్గరగా అరవసాగాడు. తల్లి, చెల్లెళ్ళు, తమ్ముడు కేసిచూసి ఆపుకోలేని దుఃఖంతో కుమిలిపోయాడు.

'ఒరేయ్ నాయనా! నీమీద దిగులుతోనే! నిన్నే కలవరిస్తూ పోయాడ్రా నాదేముడూ!' అంటూ తల్లి ఏడ్వసాగింది గుండెలు బాదుకుంటూ... .....

రవి నిశ్చేష్టుడయి అలాగే కూలబడి పోయాడో మూలలో. ఇప్పుడు తన పశ్చాత్తాపం చెప్పుకోడానికి నాన్న లేడు. ఇక తనకు చివరకు మిగిలిందేమి?...... శూన్యంలోకి చూస్తూ ఉండిపోయాడు రవి.

---

(9వ పేజీ తరువాయి)

గలుగుతుంది, ఇదా నేనున్నాను చూశావు రెండుగంటలు కష్టపడితే గాని గాయానికి కనీసం కట్టు వేయించుకోలేకపోయాను. కనీసం ఒక మనిషి సానుభూతినైనా పొంద లేక యాను. ఆ ఫ్యాక్టరీలో అధికారి మొదలుకొని, నీవుదాకా అందరూ నన్ను సహ్యంచుకున్నవారే. ఇందుకు నేను చేసిన పాప మేమిటో బోధపడడం లేదు. పిల్లిని ఒళ్ళోపెట్టుకొని దాని వీపును చూస్తూ గంటలకు గంటలు గడిపే నీకు నా జీవిత సత్యం తెలిపే ఈ నాలుగు వాక్యాలు చదివే ఓపికా, సమయమూ ఉంటుందనీ నే ననుకోడం లేదు. అయినా రాస్తున్నాను'

కాగితాన్ని మడిచి పిల్లి మెడలో కట్టి దాన్ని వదిలేశాడు. అది గంతులేస్తూ పరుగున తీసింది. అన్నంలేక చీకట్లు క్రమ్మి కళ్ళతో రాము కుర్చీలో అలాగే కూర్చుండి పోయాడు.


# కథాంజలి

[చక్కని కథల మాస పత్రిక]

[స్థాపితము 1938]

విడిప్రతి ... 25 పై.

సంవత్సర చందా ... రూ 5-00

(ప్రత్యేక సంచికలతో సహా)

అన్ని హిగ్గిన్ బాతమ్స్, స్వదేశమిత్రన్ బుక్‌స్టాల్స్‌లోనూ దొరకును.